కేసులు పెండింగ్‌లో ఉంచొద్దు

భిక్కనూరు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ సింధూశర్మ

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ సింధూశర్మ

భిక్కనూరు, జూలై 23 : కేసులు పెండింగ్‌లో లేకుండా చూడాలని, వాటిని త్వరగా పరిష్కరించాలని ఎస్పీ సింధూశర్మ అన్నారు. భిక్కనూరు పోలీస్‌స్టేషన్‌ను ఆమె మంగళ వారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో పెట్రోల్‌కార్, బ్లూకోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, డయల్ 100కు వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సూచించారు. మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ నాగేశ్వర్‌రావు, సీఐ సంపత్, ఎస్సై సాయికుమార్, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డీఎల్పీవో, ఎంపీడీవో

మాచారెడ్డి/భిక్కనూరు/పెద్దకొడప్‌గల్,, జూలై 23 : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కామారెడ్డి డీఎల్పీవో శ్రీనివాస్‌రావు అన్నారు. మాచారెడ్డిలోని జడ్పీహెచ్‌ఎస్‌ను మంగళ వారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని కిచెన్ షెడ్డును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ఎంపీడీవో గోపీబాబు, పంచాయతీ కార్యదర్శి ఆస్మా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. భిక్కనూరు మండలం జంగంపలిలోని జిల్లా పరిషత్ పాఠశాలను మండల ప్రత్యేకాధికారి రజిత సందర్శించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్, ఏఈ సోహేల్ తదితరులు పాల్గొన్నారు. పెద్దకొడప్‌గల్ మండలంలోని కాస్లాబాద్ పాఠశాలను మండల ప్రత్యేకాధికారి కిషన్ మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయాన్ని, మండల కేంద్రంలోని ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సందర్శించారు. పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఏపీవో సుదర్శన్ ఉన్నారు.

కొనసాగుతున్న వైద్య శిబిరం

బాన్సువాడ రూరల్, జూలై 23 : బోర్లం క్యాంపులో మంగళవారం వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి రోగుల వివరాలు, రక్తనమూనాలు సేకరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తులు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. వైద్య శిబిరంలో హెచ్‌ఈవో సాయిలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పరిపూర్ణ, ఏఎన్‌ఎం అనురాధ, కారోబార్ వినయ్‌కుమార్, ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.

అంకోల్ తండా గ్రామంలో..

నస్రుల్లాబాద్, జూలై 23 : మండలంలోని అంకోల్ తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిజామాబాద్ మెడికవర్ దవాఖాన సహకారంతో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్లు దత్తు, రాజు, కౌశిక్, మోహన్ సుమారు 250 మందికి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్ అధ్యక్షుడు సురేశ్, సునీల్ రాథోడ్, అశోక్, భాస్కర్, సిరిచంద్ పాల్గొన్నారు.

కలెక్టర్ విస్తృత పర్యటన

- ప్రభుత్వ దవాఖాన, విద్యాసంస్థల తనిఖీ
- గుజ్జుల్ వంతెనను పరిశీలించిన కలెక్టర్

గాంధారి, జూలై 23 : గాంధారి మండలంలో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ కేంద్రాన్ని సందర్శించారు. మహిళా సంఘాల సభ్యులు కుడుతున్న విద్యార్థుల యూనిఫామ్‌లను పరిశీలించారు. అనంతరం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న క్యాంటీన్ కోసం స్థలాన్ని పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలతోపాటు మరుగుదొడ్లను పరిశీలించిన ఆయన ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రధాన రహదారిపై సెంటర్ డివైడర్‌లో మొక్కలను నాటించాలన్నారు. అనంతరం ప్రభుత్వ దవాఖానను పరిశీలించి వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేసిన కలెక్టర్ సిబ్బంది సమయపాలన పాటించాలని, విధులకు సక్రమంగా హాజరు కావాలని తెలిపారు. వర్షాలకు దెబ్బతిన్న లొంక తండా సమీపంలోని గుజ్జుల్ వాగుపై ఉన్న లోలెవల్ వంతెనను పరిశీలించి తాత్కాలిక మరమ్మతుల కోసం కలెక్టర్ నిధుల నుంచి రూ.50వేలు మంజూరు చేస్తున్నామన్నారు. మార్కండేయ ఆలయ సమీపంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కను నాటారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లిన కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ తరగతి గదులతోపాటు అమ్మ ఆదర్శ పాఠశాల పనులు,

గుజ్జుల్ వాగుపై దెబ్బతిన్న వంతెనను పరిశీలిస్తున్న కామారెడ్డి కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

మధ్యాహ్న భోజన వంట గదిని పరిశీలించారు. కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసి వసతులు, విద్యాబోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆయన వెంట డీఈవో రాజు, ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, తహసీల్దార్ సతీశ్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్, ఎంఈవో సేవ్లానాయక్, ఏపీఎం గంగారాజు తదితరులు ఉన్నారు.

ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి, జూలై 23 : ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో రోడ్ సేఫ్టీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రమాదాలు జరగకుండా సంబంధిత ఆర్‌అండ్‌బీ ఇంజినీరింగ్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అతివేగం, నిర్లక్ష్యంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఎక్కడెక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయో వాటిని గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఇంజినీరింగ్, జిల్లా మెడికల్ ఆఫీసర్లు, అధికారులు పాల్గొన్నారు.

కస్తూర్బా విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

చిన్నమల్లారెడ్డిలో ధర్నా చేస్తున్న విద్యార్థులు

కామారెడ్డి, జులై 23 : విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించాలని ఏబీవీపీ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ డిపో మేనేజర్ కార్యాలయం ఎదుట మంగళవారం విద్యార్థులతో కలిసి ఏబీవీపీ నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రోహిత్, జిల్లా హాస్టల్ కన్వీనర్ ఖలీల్, నాయకులు అల్తాఫ్, నవీన్, అక్షయ, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నమల్లారెడ్డిలో విద్యార్థుల ధర్నా

కామారెడ్డి రూరల్, జూలై 23 : కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డిలో రద్దీకి అనుగుణంగా బస్సులు నడపాలని విద్యార్థులు ధర్నా నిర్వహించారు. బస్సులను ఆపి రోడ్డుపై బ్యాగులు అడ్డంగా పెట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న దేవునిపల్లి పోలీసులు అక్కడికి చేరుకొని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.

బాన్సువాడ పట్టణం, బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల్లో డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నిర్వహించారు. బాన్సువాడలోని ప్రభుత్వ దవాఖానలో నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు.
– బాన్సువాడ టౌన్/నస్రుల్లాబాద్, జూలై 23

పనులను సకాలంలో పూర్తి చేయాలి

తరగతి గదులను పరిశీలిస్తున్న ఆర్డీవో రాథోడ్ రమేశ్

బాన్సువాడ రూరల్, జూలై 23 : అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా పాఠశాలల్లో చేపట్టాల్సిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి రాథోడ్ రమేశ్ అధికారులకు సూచించా రు. బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన మంగళ వారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో చేపట్టిన పనులు, తరగతి గదుల్లోకి వెళ్లి విద్యుత్ సౌకర్యం, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవో సత్యనారాయణరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్, ఏపీవో గంగాధర్ ఉన్నారు.

జీబీపేట్ మండలం మల్కాపూర్‌లో..

బీబీపేట్ మండలం మల్కాపూర్ గ్రామంలోని ప్రైమరీ స్కూల్, అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీడీవో పూర్ణచంద్రదోయరావు మంగళవారం తనిఖీ చేశారు. హాజరు పట్టీలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని రాస్తారోకో

గాంధీ విగ్రహం వద్ద రాస్తారోకో చేస్తున్న కుటుంబీకులు, కులస్తులు

దోమకొండ, జూలై 23 : మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిలో కూలీ పనుల కోసం సోమవారం వెళ్లిన పిట్ల రాజయ్య(60) కరెంట్ షాక్‌తో మృతిచెందిన సంగతి విధితమే. కాగా ప్రమాదం జరిగిందన్న విషయం తెలుపకుండా మృతదేహాన్ని కామారెడ్డి ఏరియా దవాఖానకు ఎలా తరలిస్తారని కుటుంబీకులు, కులస్తులు మంగళవారం ఆందోళన చేపట్టారు. గాంధీ చౌరస్తా వద్ద రాస్తారోకో చేయడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. బీబీపేట ఎస్సై ప్రభాకర్ వచ్చి ఆందోళన చేస్తున్న వారికి నచ్చజేపి సంబంధిత వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు పిలిపిస్తానని చెప్పడంతో రాస్తారోకో విరమించారు. కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వర్‌రావు, సీఐ సంపత్‌కుమార్ దోమకొండకు చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడారు. ఇంటి యజమాని నల్లపు శ్రీనివాస్, మేస్త్రీ పుల్లబోయిన శంకర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దరఖాస్తు చేసుకోవాలి

కామారెడ్డి, జూలై 23 : వివిధ వృత్తి విద్యా కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు సెట్విన్ టీటీఐ తెలంగాణ ప్రభుత్వ కోఆర్డినేటర్ సయ్యద్ మొయినుద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీసీఏ, పీజీడీసీఏ, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, మెహందీ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కోర్సు పూర్తి చేసిన తర్వాత సెట్విన్ ప్రభుత్వ సంస్థ ద్వారా సర్టిఫికెట్ అందజేస్తుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7386180456, 7989159121 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బాన్సువాడ టౌన్, జూలై 23 : పట్టణంలోని పాత బాన్సువాడకు చెందిన రాధికకు రూ.20 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మున్సిపల్ చైర్మన్ గంగాధర్ మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉదయ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫర్నిచర్..

కామారెడ్డి, జూలై 23 : పట్టణంలోని గొల్లవాడ ప్రాథమిక పాఠశాలకు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి వారి పిల్లల జన్మదినం సందర్భంగా మంగళవారం కుటుంబ సభ్యులు, సిబ్బందితో కలిసి శిథిలావస్థలో ఉన్న తరగతి గదులకు రంగులు, విద్యార్థులకు అవసరమైన కుర్చీలు, నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎల్లయ్య, ప్రధానోపాధ్యాయుడు నరేశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల దవాఖాన చుట్టూ గడ్డిమందు పిచికారీ

నాగిరెడ్డిపేట, జూలై 23: మండల కేంద్రంలోని పశువుల దవాఖాన చుట్టూ మంగళవారం గడ్డి మందు పిచికారీ చేయించినట్లు గ్రామ పంచాయతీ ఈవో కిష్టయ్య తెలిపారు. 'అడవిని తలపిస్తున్న పశువుల దవాఖాన' శీర్షికతో నమస్తే తెలంగాణ దినపత్రికలో ఆదివారం వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు కార్యాలయం చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలను తొలగింపజేశారు. దీంతో రైతులు, మండల ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

గడ్డిమందును పిచికారీ చేస్తున్న కార్మికుడు

బాధ్యతల స్వీకరణ

లింగంపేట/ నాగిరెడ్డిపేట/ భిక్కనూరు, జూలై 23: లింగంపేట మండల పంచాయతీ అధికారిగా మలహరి మంగళవారం బాధ్యతలను స్వీకరించారని ఎంపీడీవో నరేశ్ తెలిపారు. లింగంపేట ఎంపీవోగా విధులు నిర్వహించిన అబ్బాగౌడ్ బిచ్కుంద మండలానికి బదిలీపై వెళ్లినట్లు పేర్కొన్నారు. ఆయన స్థానంలో కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించిన మలహరి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. నాగిరెడ్డిపేట ఎంపీవోగా ప్రభాకర్‌చారి బాధ్యతలను చేపట్టారని ఎంపీడీవో పర్బన్న తెలిపారు. ఆయన లింగంపేట నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారన్నారు. భిక్కనూరు మండల పంచాయతీ అధికారిగా రాజ్‌కిరణ్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

గ్రామ దేవతలకు బోనాల సమర్పణ

బోనాలను ఊరేగిస్తున్న మద్నూర్ గ్రామస్తులు

మద్నూర్, జూలై 23: మద్నూర్ గ్రామస్తులు మంగళవారం ఆషాఢ మాసపు బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. ఇంటి నుంచి బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ దేవతలకు సమర్పించారు. జీవాలను బలిచ్చి మొక్కులను చెల్లించుకున్నారు. పాడీపంటలు బాగుండాలని, పిల్లాపాపలను చల్లంగా చూడాలని దేవతలను వేడుకున్నారు. అన్ని కులాల వారు పండుగలో పాల్గొన్నారు.

28న ముత్యాల పోచమ్మకు బోనాలు..

ఎల్లారెడ్డి రూరల్, జూలై 23: పట్టణంలో ఈనెల 28వ తేదీ ఆదివారం ముత్యాల పోచమ్మ బోనాల పండుగను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారి ఆలయ 21వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

రెడ్డిపేటలో పనులను పర్యవేక్షిస్తున్న ఎంపీవో తిరుపతిరెడ్డి

లింగంపేట, జూలై 23: గ్రామంలోని ప్రతి వీధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని గ్రామ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ సూచించారు. మండలంలోని మెంగారం గ్రామాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. గ్రామంలో డెంగీ కేసు నమోదైన నేపథ్యంలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి బాలామణికి ఆదేశించారు. గ్రామంలో జ్వరంతో బాధపడుతున్నవారిని ప్రభుత్వ దవాఖానకు తరలించాలని ఆశ కార్యకర్తకు సూచించారు. కార్యక్రమంలో లింగంపేట సహకార సంఘం వైస్ చైర్మన్ మాకం రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాలను సందర్శించిన ఎంపీవో..

రామారెడ్డి, జూలై 23: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని ఎంపీడీవో తిరుపతి రెడ్డి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. భిక్కనూరు నుంచి బదిలీపై వచ్చి రామారెడ్డి ఎంపీవోగా బాధ్యతలను చేపట్టిన ఆయన.. మంగళవారం పలు గ్రామాలను సందర్శించారు. రెడ్డిపేట, స్కూల్ తండా, జగదాంబ తండా, బట్టుతండా గ్రామాల్లో పర్యటించారు. పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శులు నరేశ్, రాజేశ్, అరవింద్ తదితరులు ఉన్నారు.


పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

పంటల పరిశీలన

నస్రుల్లాబాద్, జూలై 23 : బీర్కూర్ మండలం భైరాపూర్, సంబాపూర్ శివారులోని పంటలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి భాగ్యలక్ష్మి మంగళవారం పరిశీలించారు. వరి పంటలో ఏవైనా చీడపీడలు ఉధృతి ఉందా లేదా అని రైతులను అడిగి తెలు సుకున్నారు. బీర్కూర్, దామరంచ, భైరాపూర్, రైతునగర్, మనగ్రోమోర్‌లో ఫెర్టిలైజర్ స్టాకు రిజిస్టర్‌ను పరిశీలించారు. మండల వ్యవసాయాధికారిణి కమ ల, ఏఈవో శ్రావణ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

పంటల వివరాలను నమోదు చేసుకోవాలి

పెద్దకొడప్‌గల్, జూలై 23: రైతులు తాము సాగుచేస్తున్న పంటల వివరాలను నమోదు చేసుకోవాలని ఏఈవో రూప అన్నారు. మండలంలోని బేగంపూర్ గ్రామంలో రైతులు సాగుచేస్తున్న పంటల వివరాను ఆమె మంగళవారం నమోదు చేసుకున్నారు. కొత్తగా పట్టా పాసుబుక్కులు పొందిన రైతులు రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆగస్టు 4వ తేదీ వరకు అవకాశం ఉన్నదని తెలిపారు. అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణం తనిఖీ

నాగిరెడ్డిపేట, జూలై23: నాగిరెడ్డిపేట మండలంలోని పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి విజయశేఖర్ మంగళవారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మందులు విక్రయించాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వంతెన సైడ్‌వాల్ పనులను పరిశీలిస్తున్న ఇరిగేషన్ డీఈఈ వెంకటేశ్వర్లు

వంతెన పనుల పరిశీలన

నాగిరెడ్డిపేట, జూలై 23: మండలంలోని లింగంపల్లి కలాన్ గ్రామ శివారులో ఉన్న పోచారం ప్రధాన కాలువపై నిర్మిస్తున్న వంతెన సైడ్‌వాల్ పనులను ఇరిగేషన్ డీఈఈ వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు. పనులను నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

పోచారం ప్రాజెక్టులోకి 2,874 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నాగిరెడ్డిపేట/ నిజాంసాగర్, జూలై 23: పోచారం ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం 2,874 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతున్నదని నీటి పారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. రెండు రోజుల క్రితం ప్రాజెక్టులో చుక్కా నీరు లేదని పేర్కొన్నారు. సోమవారం 6.6అడుగుల మేర వరద రాగా.. మంగళవారం నాటికి 7.9అడుగులకు చేరుకున్నదని తెలిపారు. నిజాంసాగర్‌లోకి 760 క్యూసెక్కుల వరద వస్తున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 17.802టీఎంసీలు కాగా.. మంగళవారం సాయంత్రం వరకు 3.297టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. కాగా.. సింగీతం, కల్యాణి ప్రాజెక్టుల్లోకి ఎలాంటి వరద రావడం లేదని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

కామారెడ్డి, జూలై 23 : పట్టణంలోని అశోక్ నగర్ కాల నీ రైల్వే గేట్ సమీపంలో ఉన్న వాసవి స్కూల్ యాజమాన్యం సహకారంతో సుమారు రూ.70 వేలతో ఏర్పాటు చేసిన ఐదు సీసీ కెమెరాలను పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాలతో దొంగతనాలు జరగకుండా అరికట్టవచ్చని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరా రు. వాసవి స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణపై వీడియో కాన్ఫరెన్స్

పెద్దకొడప్‌గల్, జూలై 23: మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 'పంటల సాగులో తెగుళ్ల నివారణ'పై నిర్వహించిన కాన్ఫరెన్స్‌ను ఏవో నదీముద్దీన్ పలువురు రైతులతో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో ఏఈవోలు రూప, మాధవి, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, SHAIK RAZIABEGUM R/o.H.No. 5-4/A, Mendora, Mandal Mendora, Nizamabad I have changed Name / Surname as MOHAMMED RAZIABEGUM.
NTZ-340217

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పండ్ల మొక్కల పెంపకానికి రైతులు ముందుకురావాలి

లింగంపేట, జూలై 23: లింగంపేటలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ప్లాంటేషన్ పనులను ఎంపీడీవో నరేశ్ మంగళవారం పరిశీలించారు. మండల కేంద్రంలో రెండు ఎకరాల్లో నిమ్మ మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటుతున్నామన్నారు. పండ్ల మొక్కల పెంపకానికి రైతులు ముందుకు రావాలని కోరారు. ఎంపీడీవోవెంట ఎంపీవో మలహరి, ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు ఉన్నారు.

రైతుబీమా దరఖాస్తుల స్వీకరణ

బిచ్కుంద, జూలై 23: మండలంలోని పెద్ద దేవాడ గ్రామంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి పండరి మంగళవారం పలువురు రైతుల నుంచి బీమా కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగా పట్టాపాసుబుక్కులు పొంది, ధరణి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు వయస్సు 18నుంచి 59 ఏండ్లలోపు ఉండాలని సూచించారు. పాత వారికి మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉన్నదన్నారు. మరిన్ని వివరాలకు మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఆయన వెంట పలువురు రైతులు ఉన్నారు.

భూమి చదును అడ్డుకున్న పలువురిపై కేసు

నాగిరెడ్డిపేట, జూలై 23: గోపాల్‌పేటలో భూమిని చదును చేస్తుండగా అడ్డుకున్న పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన లింగ మహేందర్, రఘువేంధర్ గోపాల్‌పేటకు చెందిన చకిలం ప్రవీణ్ వద్ద సర్వేనం బర్508లో నాలుగు గుంటల భూమిని 2022లో కొనుగోలు చేశారు. కాగా మంగళవారం తమ భూమిని చదును చేసేందుకు రాగా.. గోపాల్‌పేటకు చెందిన మ హ్మద్ షాయిద్‌పాషా, తమ్ముడు బిలాల్, తల్లితో పాటు మరికొంత మంది అడ్డుకున్నారు. దీంతో మహేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గృహహింస కేసు నమోదు

ఎల్లారెడ్డి రూరల్, జూలై 23: బ్రాహ్మణపల్లికి చెందిన కృష్ణవేణి ఫిర్యాదు మేరకు పలువురిపై గృహహింస కేసు నమోదు చేసినట్లు ఎస్సై బొజ్జ మహేశ్ మంగళవారం తెలిపారు. ఎస్సై తెలిపిన ప్రకారం.. కృష్ణవేణి వివాహం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్‌తో మూడు నెలల క్రితం జరిగింది. అదనపు కట్నం తేవాలని భర్తతోపాటు అత్తామామలు మాసవ్వ, గోపాల్ వేధించారు. పెద్ద మనుషులు చెప్పినా, పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చినా వారిలో మార్పు రాలేదు. దీంతో కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

డోంగ్లీ పీహెచ్‌సీలో 'ఆరోగ్య మహిళ'

డోంగ్లీ, జూలై 23: డోంగ్లీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వైద్యురాలు ప్రసన్న తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని మండలంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవా